# ప్రజాపాలన

శనివారం,
సెప్టెంబర్ 29-2018
పేజీలు:8

# అమరావతి ప్లస్





కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం


## చిత్తశుద్ధితో జాషువా ఆశయాల సాధన

### సంక్షేమ పథకాలలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు - స్పీకర్ కోడెల



నరసరావుపేట, ప్రజాపాలన : కవి కోకిల గుర్రం జాషువ ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేస్తుందని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. జాషువా 123వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో డాక్టర్ కోడెల విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం ఈ ప్రభుత్వం గిరిజనులు, దళితులు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన వీరిని ఈ ప్రభుత్వం హక్కున చేర్చుకుని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించిందన్నారు. ప్రత్యేకంగా నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలో గ్రామాల నడిబొడ్డున ఎలాంటి అభివృద్ధి జరిగిందో దళితులు, బలహీన వర్గాల ఏరియాల్లో అంతకంటే ఎక్కువే అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విదేశీ విద్య, పెళ్లి కానుకలు, పెన్షన్లు, రేషన్, ఇళ్లు, గ్యాస్, సబ్సిడీ రుణాలు, వివిధ కార్పోరేషన్స్ ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతోందన్నారు.ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులతో గతంలో ఈ ప్రభుత్వానికి ఓటు వేయనివారు సైతం ఈ ప్రభుత్వంతో కలసి నడవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వాల కాలంలో దుర్వినియోగం అయిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఈ ప్రభుత్వ హయాంలో పూర్తిగా వారి అభివృద్ధి, సంక్షేమానికే ఖర్చు చేశామన్నారు.
ఇది జాషువాకు నివాళులుగా దళితులపై ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. అక్టోబర్ 2న మహాత్మాగాంధీ 150వ జయంతి ఉత్సవాలను సంవత్సరం మొత్తం నిర్వహిస్తుందన్నారు. గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్వతంత్రం వచ్చి 71 సంవత్సరాలు దాటినా నేటికీ సంపూర్ణంగా స్వచ్ఛభారత్ చేయలేకపోతున్నామన్నారు. రాష్ట్రమంతా మహత్మగాంధీకి నివాళులుగా స్వచ్ఛభారత్ కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల పరిధిలో 100శాతం మరుగుదొడ్లు పూర్తి చేసి ఓడిఎఫ్ సాధించడం జరిగిందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గించడానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాల పరిధిలో ఈ నాలుగు సంవత్సరాలలో లక్షల మొక్కలు నాటామని, ఆ మొక్కలలో నూటికి 80శాతానికి పైగా మొక్కలు బతికించడం జరిగిందన్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలో శ్మశానవాటికలను సుందరంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 6వేలకు పైగా శ్మశానవాటికలు అభివృద్ధి చేస్తుందన్నారు. ఇదే విధానం భారత ప్రభుత్వం దేశం చేపట్టిందన్నారు. అలాగే స్వచ్ఛ భారత్‌లో భాగంగా డంపింగ్ యార్డుల ద్వారా చెత్త నుండి సంపద సృష్టించడం ప్రారంభదశలో ఉందన్నారు. అక్టోబర్2 గాంధీ జయంతి సందర్భంగా మనం నిర్మించుకున్న శ్మశానవాటికలు, మరుగుదొడ్లు, రోడ్లు పరిశుభ్రం కార్యక్రమం యుద్ధప్రాతిపదిన జరగాలన్నారు. ముఖ్యమంత్రి యువనేస్తం కావాలంటే 15వందలు చెల్లించాలని మామిడి శ్రీకాంత్ అనే వ్యక్తి ఫోన్ చేస్తున్నాడని ఫిర్యాదు వచ్చిందని, విచారించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, పోలీస్ శాఖ వారిని ఆదేశించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని స్పీకర్ కోడెల హెచ్చరించారు.

## ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీల చైతన్య సదస్సు విజయవంతం





మచిలీపట్నం, ప్రజాపాలన:- బహుజనుల రాజ్యాధికారం తోనే ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీల అభివ ృద్ధి సాధ్యపడుతుంది అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పట్టపు రవి అన్నారు.క ృష్ణా జిల్లా బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రమైన మచిలీపట్నంలో నిర్వహించిన క్రైస్తవ,ముస్లిం మైనారిటీ మరియు బిసిల చైతన్య సదస్సుకు కు ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ పోలీస్ ఐ.జీ రవి మాట్లాడుతూ...
రాష్ట్రంలో బిసిలు,మైనారిటీల అభివ ృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు.రిజర్వేషన్ల అమలులో మైనారిటీల కు,బిసిలకు సరైన న్యాయం జరగటంలేదన్నారు.ముస్లింలకు 10 శాతం,బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.
దళిత క్రైస్తవులను ఎస్సిలుగా వ రి గ ణి ం చా ల ని అన్నారు.బీఎస్పీ చీఫ్ జోనల్ కోఆర్డినేటర్ లు బర్రె ఆనంద్ కుమార్,జె.ఆర్.మల్లికల్ లు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కొడమల ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.పుష్పరాజ్, ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జ్ అయిన డాక్టర్ లంకా కరుణాకర్ దాస్,రాష్ట్ర కార్యదర్శులు, మచిలీపట్నం నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు కుంపటి జయాకర్ బాబు,ప్రధాన కార్యదర్శి గడ్డంరాజు, బిసి సెల్ ప్రెసిడెంట్ వేముల పాపారావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు జుజ్జువరపు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం భారీ ర్యాలీ గా జిల్లా కాలెక్టరేట్ వరకు తరలివెళ్లి జాయింట్ కలెక్టర్ విజయా క ృష్ణన్ కు మెమోరాండం సమర్పించారు.

## దోచుకోవటమే టీడీపీ ఎమ్మెల్యేల పని

### - అంబటి రాంబాబు, ఎమ్మెల్యే గోపిరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు



నరసరావుపేట, ప్రజాపాలన : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు దోచుకోవటమే పనిగా ఉన్నారని, సహజ వనరులను కూడా వదలటం లేదని వైయస్సార్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడులతో కలిసి మాట్లాడారు. నరసరావుపేట పార్లమెంట పరిధిలో ఉన్న ఐదు నియోజకవర్గాల టీడీపీ ఎమ్మెల్యేలు దోచుకొని దాచుకొనే పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ఒకరు రెండు నియోజకవర్గాల్లో దోచుకుంటుంటే, మరొకరు మైనింగ్‌లో వేల కోట్లు దోచుకున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి వేలకోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన అక్రమ క్వారీలు, ఇసుక మాఫియాలేనన్నారు. ఇసుక కోసం తీసిన గుంటల్లో పడి ఎంతో మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అక్రమ మైనింగ్ మొత్తం మంత్రి లోకేష్ కనుసన్నలలోనే జరుగుతోందన్నారు. ఇంటలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. ఇంటలిజెన్స్ అధికారి ఖాకీ చొక్కా బదులు 2లో


# కృతజ్ఞతలు




కీ"శే"పజ్జూరు వెంకయ్య పెద్ద కర్మ
కార్యక్రమానికి విచ్చేసిన బంధువులకు
మిత్రులకు శ్రేయోభిలాషులకు పేరు,పేరున
కృతజ్ఞతలు
ఇట్లు
పజ్జూరు వినయ్
తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు
జి.కొండూరు

# ఆన్‌లైన్ మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ బంద్



జగ్గయ్యపేట-28సెప్టెంబర్18(ప్రజాపాలన):అన్ లైన్ మందుల అమ్మకాలను అనుమతించరాదని ఏఐఓసిడి బంద్ నిరసనకు పిలుపుపై నేడు జగ్గయ్యపేటలో స్థానిక యం.ఆర్.ఓ అఫీసు వద్ద అసోసియేషన్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర.రాంబాబు, పి.కోటేశ్వరరావు,ద స్వామి శ్రీను,షేక్ అజీజ్,కిషన్,శేఖర్,వెంకటనరసయ్య,ప్రకాష్ తదితరులు పాల్గోన్నారు.అనంతరం యం.ఆర్.ఓ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రము సమర్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామదర్శిని

దుగ్గిరాల సెప్టెంబర్ 28 ప్రజాపరిపాలన:-ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామదర్శిని కార్యాక్రమమని దుగ్గిరాల యార్డు చైర్మన్ కేసంనేని శ్రీధర్ పేర్కోన్నారు.మండలంలోని మోరంపూడిలో గురువారం జరిగిన గ్రామదర్శినిలో పాల్గోన్న శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.రైతుబంధు పథకం ద్వారా రూ.2లక్షల వరకూ ఆరు నెలలపాటు వడ్డీ లేకుండా రైతులు నిల్వబెట్టిన పంటలపై రుణం పొందవచ్చన్నారు.విత్తనాలు,ఎరువులు సకాలంలో యార్డు ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. గ్రామంలో తరుచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు.తహాశీల్దార్ ఎం.స్వర్ణలతమ్మ,ఎంపీడీవో పి.మాధురి,ఎంపీటీసీ పెందుర్తి మాధురి,ఏవో సయ్యద్ అక్తర్‌హస్సేన్,వివిధ శాఖల అధికారులు,సొసైటీ డైరెక్టర్ పెందుర్తి రవికాంత్,మోరంపూడి ప్రభాకర్,గ్రామస్థులు పాల్గోన్నారు.

# దోచుకోవటమే టీడీపీ ఎమ్మెల్యేల పని

**(మొదటి పేజీ తరువాయి)**పసుపుచొక్కా ధరించినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ఈ వ్యవస్థ తెలుగుదేశం పార్టీకోసం పనిచేస్తోందన్నారు. ఇంటలిజెన్స్ వ్యవస్థ లోపం వల్లనే ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు బలైపోయారన్నారు. వినుకొండ నియోజకవర్గంలో పెన్షన్‌లు ఇవ్వటంలో కూడా రాజకీయం చేస్తున్నారని, కళ్ళులేని వ్యక్తికి కూడా పెన్షన్ ఇవ్వాలంటే డబ్బులు వసూలు చేస్తున్నారన్నారన్నారు. వినుకొండ ఎమ్మెల్యే ఏ పనులు చేయకుండానే ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయలు దోచుకుంటున్నాడన్నారు. అక్టోబర్ 1న నరసరావుపేటలో ప్రజా సంకల్ప సభ ఏర్పాటు చేస్తున్నామని, ఈ సభకు వైసీపీ నేతలు బొత్సా సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ డీజీపీ ఏసురత్నం, వైవి.సుబ్బారెడ్డి తదితర నాయకులు వస్తున్నారని, ఏడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, పార్లమెంట్ ఇన్‌ఛార్జిగా నియమితులైన లావు కృష్ణదేవరాయలు హాజరవుతారన్నారు. ఈ సభలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



**కంభం (ప్రజా పాలనా న్యూస్ ) కంభం మండలం లోని మెడికల్ షాప్ యజమానులు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైఖరి కి నిరసనగా ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యలయం లో డిప్యూటి తహసీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కంభం మండలంలోని ని అన్ని మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.**

# ప్రజా సమస్యలపై ఫోన్ చేస్తే స్పందిస్తా :మంత్రి దేవినేని పిలుపు



జి.కొండూరు:(ప్రజాపాలన):జి.కొండూరు మండల పరిధిలోని సున్నంపాడు గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగింది.ఈ కార్యక్రమానికి జల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించుకునే విధానంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు.మీ సమస్యల పరిష్కారం కోసం ఫోన్ చేస్తే స్పందిస్తానని మీ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి దేవినేని ఉమ తెలిపారు.కొందరు నాయకులు చీరలు పంపిణీ చేస్తూ,గారడి మాటలు చెబుతూ,కులాల వారిగా,మతాల వారిగా రెచ్చగొడుతున్నారని అలాంటి వారి మాటలు నమ్మకండి అంటూ మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు నెరవేర్చకపోయిన ప్రత్యేక హెూదా ఇవ్వక పోయినా, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు సరిపడా ఇవ్వకపోయినా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కు సరిపడా నిధులు మంజూరు చేయక పోయిన ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ఆలోచన విధానాలతో రాష్ట్ర సమగ్రాభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్నారన్నారు. పట్టిసీమలో సమర్థవంతంగా పూర్తిచేసి క ృష్ణా-గోదావరి అనుసంధానం చేసి రైతు కంట కన్నీరు రాకుండా సాగునీరు అందిం చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.నియోజవర్గంలో 28 లిఫ్ట్ ఇరిగేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు గ్రామదర్శిని సందర్భంగా 106 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాలు గురించి మార్కెట్ యాడ్ ఛైర్మెన్ వుయ్యూరు వెంకట నరసింహారావు, గంగినేని గ్రామ సర్పంచు మంగలంపాటి వెంకటేశ్వరరావు,గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతలను సీ.ఐ.సి.హెచ్ సూరిబాబు,ఎస్.ఐ డి. రాజేష్ తదితరులు బాధ్యతలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా కార్యదర్శి అంకేం సురేష్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పజ్జూరు వినాయ్, మిల్క్ సొసైటీ అధ్యక్షులు లంక రామక ృష్ణ,నీటి సంఘం అధ్యక్షులు సుకవాసి శ్రీ హరి,తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకులు బాదినేని సీతారామరాజు,పటాపంచుల నరసింహారావు,రాజాబాబు,జువ్వా రాంబాబు,పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి దేవినేని చేతుల మీదగా చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ



జి.కొండూరు:(ప్రజాపాలన):జి.కొండూరు మండల పరిధిలోని సున్నంపాడు గ్రామంలో గ్రామదర్శిని సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పలువురికి చంద్రన్న బీమా చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెర్వు మాధరం రేబాను లక్ష్మీ భర్తకు 50వేల రూపాయలను ఆర్థిక చేయుతను అందించగా గుంజి వెంకటేశ్వరరావు 10వేలు,మట్ట శ్రీదేవి మైలవరం వాస్తవ్యులకు 12వేల రూపాయలను ఆర్థిక చేయుత అందించారు.ఈ సందర్భంగా టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు చిల్లా రమేష్ ఆర్థిక ఆర్థిక చేయుతతో రజియా బేగంకు 5వేలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయించారు.అలాగే ఆడ పిల్లల చదువులు నిమిత్తం ముగ్గురు మైనార్టీ కుటుంబాలకు 50 వేలు,ఎస్సీ కుటుంబాలకు 40 వేల చొప్పున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెలగలేరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మంచినీళ్ల రాజశేఖర్ మాట్లాడుతూ వెలగలేరులో అనారోగ్యరీత్యా మ ృతి చెందిన ఆనంద్ భార్యకు చంద్రన్న బీమా ద్వారా 2లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ,తక్షణ ఆర్థిక సహకారం క్రింద 5వేలు అందచేసినట్లు, ఈతాకుల నాగమణికి 2లక్షల రూపాయిలు మంజూరూ అయినట్లు ఆమె భర్త శ్రీనివాసరావుకి తక్షణ సాయం కింద 5వేలు రూపాయలను పంపిణీ చేసినట్లు రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇరువుల రాజశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ లోకి రాక మంత్రి దేవినేని ఉమా కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో చిల్లా రమేష్ ,మంగళంపాటి వెంకటేశ్వరరావు,నాగమల్లేశ్వరరావు మంచినీళ్ల రాజశేఖర్,పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మందుల విక్రయాలకు స్వస్తి పలకాలి




విజయవాడ:ఆన్ లైన్ మందుల...విక్రయాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని మందుల క్రయ, విక్రయదారుల సంఘం నాయకులు విజయటాకీస్ నక్కల రోడ్డు వద్ద బంద్ తో పాటు ధర్నాను విజయవంతం చేసారు. రిటైల్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్, ఫోకస్ ఆర్గనైజేషన్ సంఘం, హెూల్ సెల్, రిటైల్ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏఐసీడీఓ పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా ఒక రోజు దేశవ్యాప్త ర్యాలీతో పాటు బంధ్ ను నిర్వహించడంతో నక్కల రోడ్డు వెలవెలలాడిపోయింది.ఈ సందర్భముగా ఆర్సీడీఏ నగర అధ్యక్షులు డివీఆర్ సాయికుమార్ మాట్లాడుతూ 1940 యాక్టును సవరణ చేసి ప్రభుత్వం వారు ఆన్ లైన్ లో మందులను విక్రయించే పద్ధతిని పూనుకున్నారన్నారు.ఇదేగనుక జరిగితే తమకు అన్యాయం జరిగినట్టేనని అక్రమ వ్యాపారాలకు ప్రోత్సాహం లభించినట్టేనన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ఆన్ లైన్ విధానాన్ని స్వస్తి పలకకపోతే త్వరలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో ఆర్సీడీఏ సంఘం ఉపాధ్యక్షులు కెవి సోమేశ్వరరావు, కార్యదర్శి ఎం సుధాకర్, ఫోకస్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్, హెూల్ సేల్ జిల్లా డ్రగ్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రసాద్, కార్యదర్శి పట్నాయక్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రేపటి నుండి "హ్యాండ్లూమ్ బజార్" ప్రారంభం



విజయవాడ: మహాత్మాగాంధీ 150 వ జన్మదినం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ క్రాఫ్ట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 3 వరకు బందరు రోడ్డు లోని పీవీపీ మాల్ నందు హ్యాండ్లూమ్ బజార్ ను నిర్వహిస్తున్నామని క్రాఫ్ట్ కౌన్సిల్ జాయింట్ సెక్రెటరీ రంజనా తెలిపారు. గురువారం బందర్ రోడ్ లోని వాసవ్య మహిళా మండలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో 20 మంది చేనేత కార్మికులు వారు తయారుచేసిన మంగళగిరి, వెంకటగిరి, ఉప్పాడ, పొందూరు, ఖద్దరు, కలంకారి, పోచంపల్లి, సత్తెనపల్లి, పోలవరం, పెద్దాపురం తదితర చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయని వివరించారు. తెలుగు రాష్ట్రాల చేనేత వస్త్రాలతో పాటు కొండపల్లి బొమ్మలు కూడా ఈ ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు.ఈ అమ్మకాలు ఉదయం 10గంటల నుంచి రాత్రి వరకు జరుగుతాయన్ని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు బి సుజాత, జి రశ్మి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీ నాయకుడి మృతి



కంచికచర్ల సెప్టెంబర్ 28 ( ప్రజా పాలన) పట్టణానికి చెందిన సీనియర్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్రంది రత్తయ్య గురువారం రాత్రి మరణించారు.ఆయన మృతదేహాన్ని శుక్రవారం ఉదయం నంది గామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,ప ట్టణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్ లు గ్రంధి రత్తయ్య మృతదే హానికి సందర్శించి పూలమాలలు వేసి ఘ నంగా నివాళ్ళు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తదనంతరం కంచికచర్ల సంజీవనగర్ నందు నివసిస్తున్న వేల్పుల రవి గురువారం మృతి చెందగా వా రి కుటుంబ సభ్యులను డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమములో పట్టణ వైయస్ఆర్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, అ మర్లపూడి యోహన్,వేల్పుల శ్రీనివాసరావు, కట్టా సురేష్,తంగిరాల సుజనరావు,చట్టీ ర వీంద్ర,మేకల బాబు తదితరులు పాల్గొన్నా రు.

## కాలం చెల్లిన బస్సులు.. అధికారుల టార్గెట్లు..

ప్రజాపాలన,సెప్టెంబర్28:పల్లెవెలుగు బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. కండక్టర్లు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. డ్రైవర్లు ఓవర్ లోడ్‌తో ఒత్తిడికి గురవుతున్నారు.ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా.. అకస్మాత్తుగా ఏదో వాహనం ఎదురొచ్చినా ఊహించని ఘోరం జరిగిపోతోంది. ఈ పరిస్థితి ఎందుకు ఎదురవుతోందన్న సందేహాలు రావడం సహజమే. కానీ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ అనుభవం నిత్యక ృత్యం. రోజూ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటూ అవసరాలకోసం రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదకరమని తెలిసినా.. ప్రత్యామ్నాయం లేక జీవితాన్ని రిస్క్‌లో పడేసుకుంటున్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు సందర్భం వచ్చినప్పుడల్లా ఆర్టీసీ గొప్పగా చెప్పుకుంటుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సదుపాయాలు మెరుగు పరుస్తున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు మైకుల ముందు హోరెత్తిస్తారు. కానీ.. కాలం చెల్లిన బస్సులను ఉదయం ఒక ట్రిప్పు, సాయంత్రం మరో ట్రిప్పు మాదిరిగా నడిపిస్తున్నారు. మహా అయితే.. మధ్యాహ్నం వేళ మరో ట్రిప్పు అదనంగా నడుస్తుంది.

ఈ పరిస్థితుల్లో ఊళ్లల్లోని జనం.. ఏ అవసరం ఉన్నా..

బస్సు వచ్చే సమయానికన్నా అరగంటముందే ప్రయాణానికి సిద్ధమవుతారు.గ్రామ కూడలిలో బస్సుకోసం ఎదురుచూస్తారు.ఈ ద ృశ్యాలు మారుమూల గ్రామాలలో ఇప్పటికీ కనిపిస్తూనే ఉంటాయి. అలా ఎంత కష్టమైనా, బస్సులో నిల్చునో, వేలాడుతూనో వెళ్లాల్సిన పరిస్థితి. ఎందుకంటే... ఆ బస్సు మిస్ అయితే మళ్లీ సాయంత్రానికో, మరుసటిరోజుకో ప్రయాణం వాయిదా వేసుకోవాల్సి వస్తుంది.

బస్సులు ఎక్కువగా రాకపోకలు సాగించినా... నిర్ణీత వేళల్లో ఒకటో రెండో ట్రిప్పులు నడిపించినా.... ప్రయాణించే జనం వాళ్లే కాబట్టి.. ఇంధనం మిగులుతుందన్నది అధికారుల ఆలోచన. ఈ ఆలోచనే గ్రామీణులకు శాపంగా మారుతోంది. గట్టిగా ప్రశ్నిస్తే.. ఉన్న బస్సు సర్వీసులు కూడా ఎక్కడ నిలిపేస్తారో అన్న భయం కూడా వీళ్లను వెంటాడుతోంది.

డ్రైవర్లపై ఉన్నతాధికారుల ఒత్తిళ్లకు, ఆక్యుపెన్సీ రేషియో పెంచాలన్న టార్గెట్లకు నిదర్శనంగా నిలుస్తోంది..ఈ పరిణామం. ఆర్టీసీకి నష్టాలు వస్తున్నాయని, వాటిని పూడ్చుకునేందుకే అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వాదిస్తున్నారు. కానీ.. ఆ చర్యల వెనుక ఎంతటి సాహసాలున్నాయో డ్రైవర్లకే తెలుసు. ఏమాత్రం తక్కువ కలెక్షన్‌తో వెనుదిరిగినా.. అధికారుల నుంచి ఎన్ని చీవాట్లు తినాల్సి వస్తుందో కండక్టర్లకే తెలుసు. ఎంతమంది ప్రాణభీతితో బస్సుల్లో వెళ్తున్నారో ప్రయాణికులకే తెలుసు..అటు.. అధికారుల ఒత్తిళ్లు, భారమవుతోన్న టార్గెట్లు. ఇటు.. ప్రయాణీకుల నుంచి చీవాట్లు.. ఇదీ ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల పరిస్థితి. అడకత్తెరలో పోకచెక్కల మాదిరిగా నిత్యం విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ.. ఓవైపు సాంకేతిక సమస్యలు, మరోవైపు ఇంజనీరింగ్ వైఫల్యాలపై పర్యవేక్షణ కరువయ్యింది.ఆర్టీసీలో అవసరమైనన్ని బస్సులు లేవు. ఉన్న కొద్దిపాటి బస్సుల్లో ఎక్కువశాతం కాలం చెల్లిపోయాయి. కొన్ని చివరిదశకు చేరుకున్నాయి. అయినా వాటిని నడిపిస్తున్నారు. కండిషన్ లేకున్నా అధ్వాన్న రోడ్లపై రాకపోకలు సాగిస్తున్నారు. మామూలు రోడ్లపైనే అప్రమత్తంగా నడిపించాల్సిన బస్సులను ఏకంగా ఘాట్‌రోడ్లపై పరుగులు పెట్టిస్తున్నారు. నష్టాల పేరు చెప్పి..అధిక ఆదాయం కోసమని బస్సుల్లో కిక్కిరిసిపోయేలా జనాన్ని ఎక్కిస్తున్నారు.

బస్సు ఏమాత్రం అదుపు తప్పినా, కుదుపులకు లోనైనా నిర్లక్ష్యపు డ్రైవర్లంటూ, బస్సునిండా సామాగ్రి మాదిరిగా జనాన్ని కుక్కేస్తున్న కండక్టర్లంటూ ప్రయాణీకుల నుంచి చీవాట్లు నిత్యం సర్వసాధారణమే.

ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో నడిచే బస్సులకు డ్రైవర్లు చూసే అద్దాలు పగిలిపోయి ఉంటున్నాయి.పగటిపూట ఇబ్బందులు లేకున్నా.. ఇలాంటి అద్దాలతో రాత్రి సమయంలో రోడ్డు సరిగ్గా కనిపించక ఇబ్బందులకు గురవుతున్నామని డ్రైవర్లు వాపోతున్నారు. హెడ్‌లైట్లు కూడా పగిలి ఉంటున్నాయి. ఫలితంగా వెలుగు సరిగా రాక దారి కనిపించడం లేదని కూడా తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి.ఇక.. మారుమూల ప్రాంతాలకు నడిచే బస్సులు ఇరుకు దారుల్లో, మట్టిరోడ్లమీద డ్రైవర్లకు చుక్కలు చూపిస్తున్నాయి. బస్సులకు ఉన్న సమస్యలను డ్రైవర్లు కంప్లైంట్ రిజిస్టర్‌లో నమోదు చేసినా.. సంబంధిత అధికారులు పరిష్కారాలకు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

రాష్ట్రంలోని అన్ని డిపోల్లో కాలం చెల్లిన, సామర్థ్యం లేని బస్సుల సంఖ్య వేలల్లోనే ఉంటుందని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రయాణీకుల భద్రత కేవలం నినాదమేనా ? సురక్షిత ప్రయాణం మాటలకేనా ? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రయాణీకుల రక్షణపై భరోసా లేదా..అన్న సందేహాలు అందరినీ వెంటాడుతున్నాయి.

## మహిళలకు రక్షణ కవచాలు...ఈ సెక్షన్లు



విజయవాడ,సెప్టెంబర్28:ఏ చట్టం ఏం చెబుతుందో ఏ సందర్భంలో ఎలాంటి చట్టం వర్తిస్తుందో ప్రతి అమ్మాయి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

అప్పుడే తమకు జరిగిన అన్యాయం గురించి గట్టిగా అడగగలుగుతారు. గొంతు విప్పి గర్జించగలుతారు.మహిళల కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా.. ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణ హత్యలు.. పుట్టిన తర్వాత వివక్షలు.. మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. ఆడ పిల్ల అంటేనే ఆర్థిక గుదిబండగా భావిస్తున్నారు.. ఆడదానిలో కొందరు విలాస వస్తువును చూస్తున్నారు.. మరి కొందరు ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారు.

ఏ నేరానికి ఏ శిక్ష..?

– సెక్షన్ 100–ఆత్మరక్షణకు, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే తప్పు లేదు. ఆ సమయంలో సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు.

– 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వయవచ్చు.

– 228(ఏ) సెక్షన్ – లైంగికదాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించకూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు

–354 సెక్షన్ – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమానపర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు.

– 376 సెక్షన్ కింద.. 18ఏళ్లలోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా సదరు పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది.

– 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపులకు గురిచేస్తే వారిపై చర్య తీసుకునేందుకు ఈ సెక్షన్ ఉపయోగపడుతుంది. ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి.

– భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది.

–498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీరకంగా, మానసికంగా హింసించినా, అందుకు ప్రేరేపించినా.. ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది.

– 509సెక్షన్ – మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు.

– రోడ్డు మీద నడుస్తుంటే, బస్టాప్‌లో, ఇంకెక్కడైనా ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష పడుతుంది. లేదా కొంత జరిమానా వేయవచ్చు.

– ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. మీరు పనిచేసే ప్రదేశాల్లో మీ తోటి ఉద్యోగులు గానీ, మీ బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు.

– ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలు ఈ మధ్య బాగా పెరిగాయి. ఇలాంటి సంఘటనలు మీకు ఎదురైతే సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు.

– ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా (%ఏశీఏ–జూవశ్రీశ్రీఅఱఎ ప్రవర్‌శీ ఎవ ఋనెవం%) ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3–7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది.

– ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా (%జశీఎవబతీఅంఎ%) 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది.

ఆ వ్యక్తి తిరిగి అదే నేరానికి పాల్పడితే మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది.

– వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు.

– నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద (%ఎబశ్రీజాఋఎశ్రీవ ష్రశీఎఱఎఱఅవ%) నేరం మోపబడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు (%నబఅఎ బఅఎశీతీఅ ఎష్ట్రఱశ్రీ%) మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది.

– ఒకరికన్నా ఎక్కువ మంది వ్యక్తులున్న ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగికదాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడినట్లే పరిగణించ బడుతుంది.

సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది.

– బాలికను ఏదోవిధంగా వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది.

– స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది.

ఇలా.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఇలాంటి చట్టాలు రాజ్యాంగంలో ఎన్నో ఉన్నాయి. అవన్నీ మహిళలు తెలుసుకోవాలి. మీ చుట్టూ జరిగే సంఘటనలపై మౌనంగా ఉండకండి.. గొంతు విప్పి మాట్లాడండి.. మీ మీద జరిగే దాడులను ఉపేక్షించకండి..

ఇది మాట్లాడాల్సిన సమయం.. మౌనంగా ఉంటే కుదరదు. కేవలం మహిళలే కాదు.. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి.

రాజ్యాంగంలో స్త్రీల రక్షణ నిబంధనలు..

– 14వ నిబంధన ప్రకారం అందరూ సమానమే.

– 15(1) ప్రకారం స్త్రీ, పురుష వివక్ష చూపరాదు.

– 15(3) ప్రకారం స్త్రీల సంక్షేమం కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి.

– 16(2) ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో లింగభేదం చూపించరాదు.

– 19 ప్రకారం స్త్రీ, పురుషుల వ్యక్తిగత స్వేచ్ఛ హరించరాదు.

– 23 ప్రకారం మనుషులతో బలవంతంగా వ్యాపారం, వెట్టిచాకిరీ నిషేధం.

– 39(ఏ) ప్రకారం స్త్రీ, పురుషులందరికీ సమానమైన జీవనభృతి, హక్కులు కల్పించాలి.

– 39(బీ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వాలి.

– 42 ప్రకారం స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలి.

– 51(ఏ,సీ) స్త్రీల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలి

## మదర్సాలో అన్నదానం



షేర్ మహమ్మద్ పేట-28సెప్టెంబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు హైవే లో గల మసీదులో షేక్.సత్తార్ ఆధ్వర్యంలో ముస్లిం మదర్సా చదువుతున్న పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) తెలుగుదేశం నియ్జోజకవర్గం యువనాయకులు శ్రీరామ్.ధనుంజయ(చిన్నబాబు) పాల్గొన్నారు.అన్నం వడ్డించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యలమంచిలి.రాఘవ, ఎస్.డి.సైదా,యామర్తి.బోస్,నూరుద్దీన్,వేదులాపురి.సైదా,తాటి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పత్రాల పంపిణీ



కేదారేశ్వరపేట, సెప్టెంబర్28: స్థలం ఉన్న పేదవారు ఇళ్లు నిర్మాణం చేసుకునేందుకు ఎన్టీఆర్ గ ృహ నిర్మాణం పథకం ద్వారా మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు 48 వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్య శీల పంపిణీ చేశారు. శుక్రవారం ఆమె కార్యాలయంలో లబ్ధిదారులు ఇలారి రత్నా శాంతి,రెంటల అన్నమ్మ లకు ప్రభుత్వ సబ్సిడీ తో ఇళ్ళు నిర్మించుకునేందుకు మంజూరైన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పేద ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ విషయంలో సలహాలు,సూచనలకు కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.



**కంభం (ప్రజా పాలనా న్యూస్ ) కంభం లోని రావిపాడు రోడ్డు కు దగ్గర లో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎస్.సి,ఎస్.టి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అద్వర్యం లో గుర్రం జాషువా 124 జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు వినుకొండ రాజారావు మాట్లాడుతూ సమాజంలో చెరగని ముద్ర జాషువా వారి ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలు నెరవేర్చడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.**

## గ్రామదర్శిని- గ్రామ వికాసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామి



మర్రిపూడి, ప్రజాపాలన: మండలంలోని జువ్విగుంట పంచాయితీ లో కొండపి యంయల్యే డాక్టర్ డోలా బాల వీరంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, గ్రామదర్శిని- గ్రామ వికాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ భవనం, పంచాయతీ కార్యాలయం, సిమెంట్ రోడ్లు ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నరసారెడ్డి, వైస్ యం పీ పీ హనుమరెడ్డి, జడ్పిటిసి నరసింహా రావు, సొసైటీ ప్రెసిడెంట్ ఎర్రమోతు శ్రీనివాస్, కాకర్ల హాస్పటల్ కమిటీ చైర్మన్ వీరణరాయన,సీబీన్ ఆర్మీ, తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



శ్రీశైలం మండలం- ప్రజా పాలన:సున్నిపెంట: దేశ విముక్తి కోసం ప్రాణాలొడ్డిన విప్లవ నాయకుడిగా ప్రసిద్ధి చెందిన భగత్ సింగ్ 1907లో జన్మించారు. బ్రిటీషర్లపై దాడుల ద్వారానే దేశానికి విముక్తి వస్తుందని భగత్ సింగ్ నమ్మారు. భగత్ సింగ్ 112వ జయంతి వేడుకల్లో వక్తలు ప్రసంగించారు. శ్రీశైలం ప్రాజెక్ట్ రింగ్ పార్కు సెంటర్ నందు గల భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం %×ఖీఖ% జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా వి.యం.యం.ప్రవీణ్, ఆలేటి మల్లికార్జున, %ూమీ% కార్యాలయ ఉద్యోగి నాగరాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా %ఖీూ% మాజీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు వై.ఆశీర్వాదం వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించాలని యువత భగత్ సింగ్ ఆశయంతో ముందుకు సాగాలని అన్నారు. బ్రిటిష్ వారిపై నాడు భగత్ సింగ్ ఏ విధంగానైతే పోరాటం సాగించారో దాన్ని ఆదర్శంగా తీసుకోని, అవినీతి అక్రమాలపై పోరాటం చేయాలని అన్నారు. అంబేత్కర్ ఇండియా మిషన్ శ్రీశైలం మండలం కో కన్వీనర్ చందం గాలెయ్య మాట్లాడుతూ దళిత, గిరిజన బ్రతుకులు మారాలంటే ఐక్యతతో పోరాటం చేయాలని కొనియాడారు. భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ తమ విలువైన ప్రాణాలను పణంగా పెట్టి భారత దేశానికి స్వాతంత్రం తీసుకువస్తే నేటి పాలకులు సామ్రాజ్యాన్ని పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. సీనియర్ న్యాయవాది కాశీరావు, చాంద్ బాషా, నాగ మల్లికార్జున, అంబేత్కర్ ఇండియా మిషన్ సభ్యులు ఉమ్మడి శేషయ్య, సీనియర్ పాత్రికేయులు దర్శనం చిన్నయ్య, పుల్లయ్య, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగూర్ వలి, బాబు, ఎస్ కె వలి జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఇ- ఫార్మసీకి వ్యతిరేకంగా బంద్



ప్రజాపాలన న్యూస్ కురిచేడు 27.09.2018:ఆన్‌లైన్ ఇ- ఫార్మసీ విధానం ద్వారా ఇంగ్లీష్ మందుల అమ్మకాల విధానం పై సెంట్రల్ గవర్నమెంట్ వారు డ్రగ్ యాక్ట్‌లో తీసుకొస్తున్న మార్పులకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తూ దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. ఈ విధానం వలన ప్రజలకు, ప్రభుత్వానికి కలిగే ఇబ్బందులు, సమస్యలను వివరిస్తూ దేశంలోని 8 లక్షల మంది కెమిస్ట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 35 వేల మంది కెమిస్ట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ లు తేది 28.09.2018న శుక్రవారం దేశవ్యాప్తంగా మందుల వర్తకుల బంద్‌కి పిలుపు నిచ్చాయి. ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని చోట్ల మెడికల్ షాపులు బంద్ నిర్వహించగా మండల కేంద్రమైన కురిచేడులో కూడా మెడికల్ షాపుల యజమానులు బంద్‌కి సానుకూలంగా వారి షాపులు మూసివేసి తమ సమ్మతిని తెలిపారు. ఆన్‌లైన్‌లో ఇ- ఫార్మసీ అమలు వలన వచ్చే ఇబ్బందుల గురించి మందలు షాపుల యజమానులు వివరిస్తూ ప్రస్తుత డ్రగ్ & కాస్మోటిక్స్ యాక్ట్ 1940 రూల్స్ 1945కి వ్యతిరేకంగా చట్ట బద్దత, నాణ్యతలేని మందులు మార్కెట్‌లో ప్రవేశించే అవకాశం. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా మందులు వాడడం వలన డ్రగ్ రియాక్షన్స్ వివిధ రకాల దుష్ఫలితాలు, నకిలీ మందుల విచ్చలవిడిగా పెరిగే అవకాశం ఉందని అలాగే మత్తు కలిగించే అనేకరకాల మందులు ఆన్‌లైన్ ఇ-ఫార్మసీ ద్వారా సులభంగా లభించడం వల్ల యువత పెడత్రోవ పట్టే ప్రమాదం ఉందని, గర్భ నిరోధక సాధనాలు, మందులు సులభంగా లభించడం వల్ల విచ్చలవిడితనం పెరిగి సులభంగా సమాజం పెడత్రోవ పట్టే అవకాశాలు ఉన్నాయని కొద్దిమంది కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా ఉండే ఈ నూతన ఇ- ఫార్మసీ విధానం వల్ల 8 లక్షల మంది కెమిస్ట్‌లు నష్టపోవడమే కాక వారిపై ఆధారపడ్డ కొన్ని లక్షల కుటుంబాలు రోడ్డున పడతాయని ఇప్పటికైనా ఈ విధానాలను ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాపు యజామానులు షేక్ సుభాని, సత్యం, రమేష్, కోట సుధీర్, తేలప్రోలు సుధాకర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సీఎం కప్‌లో సత్తా చాటిన ఇనిమెట్ల కెజిబివి విద్యార్థులు





ప్రజాపాలాన-రాజుపాలెం: గణపవరం గ్రామంలోని జెడ్‌పిహైస్కూల్ నందు విద్యార్థులకు నిర్వహిస్తున్న అండర్ 14 అండర్ 17 మండలస్థాయి ఎపి సియం క్రీడల్లో ఇనిమెట్ల జెడ్‌పిహైస్కూల్ కెజిబివి విద్యార్థులు తమ సత్తా చాటారు. వివరాల్లోకెలితే మండలంలోని అన్ని హైస్కూల్స్ నుంచి విద్యార్థులు పోటిపడగా అండర్14 అండర్ 17 వాలిబాల్ బాడ్మింటన్ బాలుర విభాగల్లో మెదటి బహూమతులను ఇనిమెట్ల హైస్కూల్ విద్యార్థులు గెలుపోందారు.విద్యార్థిని విభాగాంలో కెజీబీ హైస్కూల్ విద్యార్థినిలు అండర్ 14,17 విభాగాంలో త్రోబాల్,కబాడీ వాలీబాల్ మొదటి బహూమతులను గెలుచుకున్నారు. అలానే అండర్ 14,వాలీబాల్ మరియు అండర్ 14 కబాడీ విభాగాల్లో గణపవరం హైస్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుపోందారు. కోటనెమలిపురి హైస్కూల్ సంబందించి అండర్ 14, ఖోఖో విభాగంలో బాలురు బాలికలు అండర్ 17 లో బాలికలు మొదటి బాహుమతి గెలుపోందారు.పెదనెమలిపురి హైస్కూల్ సంబందించి అండర్ 14,17 విభాగాంలో బాలురు మొదటి బహుమతి గెలుపోందారు.మండల జడ్‌పీటిసి మర్రి వెంకటరామిరెడ్డి యమ్ఇఒ మల్లిఖర్జునశర్మ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌యమ్,యన్.సిద్దయ్య సెక్రటరీ చంద్రశేఖర్ అన్ని హైస్కూల్స్ పిటిలు ఉపాద్యాలు పాల్గోన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో సంఘీబావ పాదయాత్ర



వత్సవాయి-28సెప్టెంబర్18(ప్రజాపాలన):ఏపిలో వైయస్ఆర్.సిపి అధ్యక్షులు వైయస్.జగన్ మ్మెహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా 3వేల కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి మండల కేంద్రంలో వైయస్ఆర్.సిపి విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సామినేని.ఉదయభాను సంఘీభావంగా పాదయాత్ర చేయటం జరిగింది.వత్సవాయి గ్రామం ప్రారంభం కాగానే సామినేని.ఉదయభాను పూల వర్షంతో మండలంలోని వైకాపా శ్రేణులు స్వాగతం పలికారు.గ్రామంలో వడ్డెర,యస్.సి,యస్.టి,బిసి కాలనీలో పాదయాత్ర కొనసాగించగా ఆ ప్రాంత ప్రజలు సామినేని.ఉదయభానునికి,వారి తనయుడికి స్వాగత హారతులతో మహిళలు,డప్పుల వాయిద్యాలతో అభిమానులు అడుగడున బ్రహ్మ రథం పట్టారు.మరో ప్రక్క అభిమానులు సామినేని.ఉదయబాను రాబోయే ఎన్నికలలో యం.యల్.ఏ గా గెలుపు ఖాయమని,రాష్ట్రంలో వైయస్ఆర్.సిపి అధికారంలోకి వస్తుందని,నవరత్నాల పథకం వల్ల ప్రజలందరికి ఉపయ్యెగం అని,ప్రస్తుతం రాష్ట్రంలో రాక్షస పాలనలో ఉన్నామని నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తన్నీరు.నాగేశ్వరావు,చౌడవరపు.జగదీష్,తుమ్మల.ప్రభాకర్,షేక్.జుబ్బేర్,మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు రథం క్రింద ట్రాక్టర్ పంపిణీ



మంగోల్లు-28సెప్టెంబర్18(ప్రజాపాలన):వత్సవాయి మండలం మంగోల్లు గ్రామానికి చెందిన బొల్లం.మార్కండేశ్వరరావు ప్రభుత్వం అందజేస్తున్న రైతు రథం ట్రాక్టర్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్.రాజగోపాల్(తాతయ్య) సోదరుడు పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్.ధనుంజయ(చిన్న బాబు) అందజేశారు.ఈ కార్యక్రమంలో మన్నే.నారాయణ రావు,మంగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లం.హనుమంత రావు,బోల్లం .పురుషోత్తం,ఛారుగుండ్ల.కొండా తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ ప్రశాంతం



పిట్టలవానిపాలెం(ప్రజాపాలన) మండలంలోని మెడికల్ షాపులు బంద్ సంపూర్ణంగా జరిగిందని షాప్ యజమానులు అన్నారు. ఆన్లైన్లో మెడిసిన్ అమ్ముతున్న తరుణంలో మెడికల్ యాజమాన్యం అందరూ కలిసి మండలంలోని షాపులన్నీ బంద్ కు పిలుపునిచ్చారు.ఈ బంద్ ప్రశాంతముగా జరిగింది అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాసు జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట: (ప్రజా పాలన) సెప్టెంబర్ 28. పట్టణంలోని కస్తూరిభా గాంధీ రోడ్ లో గల ఎం బి టి కాంప్లెక్స్ లో శుక్రవారం మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు లైట్ మోటర్ వెహికల్స్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం బి టి సుభాని మేస్త్రి అధ్యక్షత వహించారు. డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు అతిథిగా పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కాసు కుటుంబం కీలకమైన భూమిక పోషించిందని అన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి, కాసు వెంగళరెడ్డి కాలంలో ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలనుఅందించారని కొనియాడారు. కృష్ణారెడ్డి మూడు సార్లు శాసన సభ్యునిగా, ఒకసారి ఎంపీగా పనిచేసి రాజకీయాల్లో మచ్చ లేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం కేకును కట్ చేసి పార్టీ నాయకులకు, ప్రజలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎం బి టి కరిముల్లా, మనోహర్, ఆరిఫా, దరియా, సుభాని, బొజ్జ అంకమ్మరావు, గురు స్వామి, గలేటి సుబ్బారావు, కుంచాల లక్ష్మయ్య, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్యలో బాబ్రీ మసీదును పున:నిర్మించాలి-జలీల్

- బాబ్రీ మసీదు కూల్చిన రోజును బ్లాక్ డే గా అభివర్ణిస్తాం
- కేంద్ర ప్రభుత్వం రామలయం నిర్మాణానికి స్వస్తి పలకాలి
- న్యాయవ్యవస్థ మీద నమ్మకం ఉంది...న్యాయం కోసం వేచి చూస్తాం



విజయవాడ:అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చిన చోటే తిరిగి పునఃనిర్మాణం చేపట్టాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షేక్ జలీల్ డిమాండు చేసారు.శుక్రవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చి వేసి ముస్లింల మనోభావాలను దెబ్బతీశారన్నారు.ఆ బాబ్రీ మసీదు కూల్చిన రోజున ప్రతి సంవత్సరం అదే రోజున దేశవ్యాప్తంగా ముస్లింలందరూ బ్లాక్ డే గా జరుపుకుంటామన్నారు.ఈ చర్యపై ఉత్తర ప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి కళ్యాణ్ సింగ్ కు ఒక రోజు జైలు శిక్ష కూడా పడిందని గుర్తుచేసారు.దీనికి ప్రతీకగా అప్పటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారవు నూతన మసీదు చేపడతామని హామీ ఇచ్చారని ఇంతవరకు ఆచరణ లేదన్నారు.24 సంవత్సరాలు గడుస్తున్నా బాబ్రీ మసీదు వివాదం అలాగే ఉందని ముస్లింల మనోభావాలను దెబ్బతీయటానికి 2019 కల్లా అక్కడ రామాలయం నిర్మిస్తామని చెప్పటం ముస్లింలను రెచ్చగొట్టేచర్యేనని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రామాలయం నిర్మాణానికి స్వస్తి పలికి బాబ్రీ మసీదు కూల్చిన చోటే పునఃనిర్మాణం చేయాలనీ సూచించారు.తమకు న్యాయ వ్యవస్థ మీద నమ్మకం ఉందని న్యాయం స్థానం ఇచ్చే తీర్పుకు కట్టుబడిఉన్నామని ముస్లిం సోదరులు ఆవేశపడకూడదని హితవు పలికారు.ఈ కార్యక్రమములో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రహమన్, సభ్యులు రఫి, మైనార్టీ సభ్యులు పి రాము, విక్టరీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా 123వ జయంతి వేడుకలు

ఒంగోలు : ప్రజాపాలన : సమాజంలోని అంతరాలు తొలిగించేందుకు సమానత్వాన్ని సాదించేందుకు తన సాహిత్యం ద్వారా కృషి చేసిన మహాకవి శ్రీ గుర్రం జాషువా అని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ప్రకాశం భవనంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమకాలీన సాహిత్యకారులలో దళితుల పక్షాన కొత్త ఒరవడి సృష్టించిన వ్యక్తి జాషువా అని కొనియాడారు. తన కావ్యాలలో ,కవితలలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతును తన గొంతుగా వినిపించిన నవాయుగా కవి చక్రవర్తి అని అన్నారు.ఆనాటి పరిస్థితులు, అట్టడుగు వర్గాల ఆవేదనను తన రచనల ద్వారా వివరించిన గొప్ప సాహిత్య కారులుగా పేరు పొందిన వ్యకిఅని అన్నారు. సాహిత్య కారులలో చెరిగిపోని స్థానాన్ని అలాగే బహ భాష కవిగా, కవి కోకిలగా ప్రసిద్ధి చెందారని, సాంస్కృతం, తెలుగులో పలు రచనలు చేసారని అందులో గబ్బిలం, ఫిరదౌస్, మూసాఫర్ లు వంటివి ఉన్నాయన్నారు. మహాకవి కాళిదాసు రచనను ప్రేరణగా తీసుకొని అందులో గల పాత్రలను తనదైన శైలిలో మాలచుకొని ప్రజలకు తెలియజేశారని, సమాజంలో అసమానతలను రూపుమాపడనికి సాహిత్యాన్ని ఆయుధంగా ములుచుకున్న గొప్ప సాహిత్య వేత్త గుర్రం జాషువా అని అన్నారు. ఈ సందర్భంగా దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి వ్రాసిన మా ఎర్ర ఓబన్న పల్లె నవలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. పలు ప్రజా సంఘాలు కలెక్టర్ ను జ్ఞాపిక, పూలమాలలుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటసుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచారకులు లక్ష్మీ సుధ, బ్రహయ్య, టీ. ఆనంద్, లక్ష్మీ నరసింహం, ఎజ్రా శాస్త్రి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## స్పందించిన కమిషనర్

బాపట్ల (ప్రజాపాలన) : పట్టణంలో విచ్చల విడిగా తిరుగుతున్న ఆవులు గురించి కమిషనర్ శ్రావణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో విధుల వెంట పశువులు చాలా ప్రమాదకరంగా సంచరిస్తూనాయి అని తెలిపారు. వీటి వలన ప్రజలు ఇబ్బంది పడటమే కాకా , ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఆవుల యజమానులు ఎవరైనా ఉంటే వాటిని అక్టోబర్ 7 లోపు ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. అలా చేయకపోతే చట్టం 1960 సెక్షన్ కేస్ లు నమోదు చేస్తామన్నారు. ఆవుల పై స్పందించిన కమిషనర్ కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలుతెలిపారు.

## జేఎన్టియు కాంపౌండ్ వాల్కు శంకుస్థాపన చేసిన సభాపతి కోడెల



నరసరావుపేట, ప్రజాపాలన : మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో 86ఎకరాల్లో 3కోట్ల వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ నిర్మాణానికి శుక్రవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ 86ఎకరాల స్థలంలో 3కిలోమీటర్ల దూరంలో 3కోట్ల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మించడం జరుగుతోందని, అనంతరం 90కోట్ల వ్యయంతో శాశ్వత భవనాల నిర్మాణానికి పనులు చేపట్టం జరుగుతుందన్నారు. కాలేజ్ భవన సముదాయానికి ఆరు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారన్నారు. దానికి కొనసాగింపుగా మూడు కోట్లతో ప్రహరి ఇతర అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. జెఎన్టియు కళాశాల విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాలని, ఇక్కడి విద్యార్థులు ప్రత్యేకంగా చదువుతోపాటు ఇతర సమాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియు కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి మహాసభను జయప్రదం చేయండి



త్రిపురాంతకం: సెప్టెంబరు28(ప్రజాపాలన)త్రిపురాంతకం స్థానిక యన్.యస్.పి కాలనీ లో అక్టోబర్ 1 తేది న జరుగే ఏ ఐ టి యు సి మహాసభ ను జయప్రదం చేయాలని ఏ ఐ టి యు సి నాయకులు బైక్ జాతను ప్రారంభించారు.ఈకార్యక్రమాన్ని ఏ ఐ టి యు సి నియజకవర్గా కార్యదర్శి బాణాల రామయ్య ప్రారంభించారు.ఈ బైక్ జాతా ఎర్రగొండపాలెం నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో నిర్వహిస్తారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సి పి ఐ నియోజక వర్గ కార్యదర్శి డి శ్రీనివాస్ ,భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి మల్లికార్జున ,నియోజకవర్గ కార్యదర్శి రహమాన్, సురేష్ తదితరులు పాల్గో నారు.

# భగత్ సింగ్ 112వ జయంతి వేడుకలు



నందిగామ28సెప్టెంబర్.ప్రజాపాలన:సర్దార్ భగత్ సింగ్ 112 వ జయంతి సందర్భంగా క ృష్ణాజిల్లా నందిగామలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నందిగామ సిపిఐ పట్టణ కార్యదర్శి బండారువెంకట్రావు మాట్లాడు తూ భగత్ సింగ్ తన కోసం తను చనిపోలే దు మన దేశం కోసం రానున్న తరాలకు యువత కోసం తను బలిదానం అయ్యాడు మన దేశంలో ఉన్న ప్రతి ఒక్క యువత భగ త్ సింగ్ ఆశయాలను నెరవేర్చే విధంగా ఉండాలని అన్నారు. అప్పుడే మన దేశాన్ని గాని ఇటువంటి త్యాగమూర్తుల కు నిజమై న నివాళులు అర్పించిన వాళ్లం అవుతామ ని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సీపీఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

# స్వచ్ఛతే సేవలో భాగంగా రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే సౌమ్య



నందిగామ28సెప్టెంబర్.ప్రజాపాలన:స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా నందిగామ ఆర్టీసీ బస్ స్టాండ్ నందు చెత్త ఊడ్చిన ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రం గా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటార న్నారు.అది అభివ ృద్ధికి దోహదపడుతుంద న్నారు.అనంతరం బస్ స్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లోచాం బర్ ప్రెసిడెంట్ ఏచూరి రాము, మనబోతుల శ్రీరామ,నెలకుదిటి నాగేశ్వర రావు, వడ్డల్లి సాంబశివరావు, కో ఆప్షన్ ఖాజా,చాకిరి శ్రీ ను,గోపు పూర్ణ, ఉన్నం అప్పారావు, ఈవూ రి వినోద్, పంగా సతీష్,మండవ శ్రీను, యాఖూబ్,కాసర్ల లక్ష్మీ నారాయణ, ముక్కపాటి నాగయ్య,కిలారు ప్రసాద్,అచ్చి చిన్నబాబు, వడ్డల్లి అంజిబాబు, టంగుటూరి కామేశ్వ ర్,ఎంపిడిఓ సుమామాలిని,డిపోమేనేజర్, కొండూరువెంకటరావు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖలో తికమక...

బాపట్ల రూరల్ (ప్రజాపాలన): మత్స్యశాఖ అంటేనే రైతుల గుండెల్లో గుబేలు పుడుతుంది. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని ఆక్వా రైతులకు స్థానికంగా మత్స్య శాఖ అధికారి లేకపోవడంతో ఇటు ఆక్వా రైతులు, అటు మత్స్యకారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలు అందక ఎదురు చూస్తున్నారు. ఇకపోతే రొయ్యల చెరువులు సాగు చేసే ఆక్వా రైతులకు లైసెన్స్ లు మంజూరు చేయడంలో బాపట్ల మత్స్యశాఖ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని ఆక్వా రైతులు విమర్శిస్తున్నారు. ఆక్వా రైతులు సబ్సిడీ పై ఎరిఏటర్స్ కోసం దరఖాస్తులు చేసుకోగా కొంత మందికే ఇచ్చారని మిగిలిన వారికి ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సబ్సిడీ పై , పథకాల పై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నరని ఆరోపణలు చేస్తున్నారు. ఆక్వా రైతులకు సబ్సిడీ పై అందాల్సిన సోలార్ లైట్లు, పంపు సెట్లు ఇంత వరకు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏ ఒక్క రైతుకు కూడా అందలేదు. ముఖ్యంగా బాపట్ల మత్స్యశాఖ కార్యాలయంలో ఆరుగురు ఎంపిఎవోలు ఉన్నారు. అయితే ఇటీవల కాలంలో యప్డిఓ కిషోర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నాటి నుండి నేటి వరకు కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న ఎంపిఇవోలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయితే అనివార్య కారణాల వలన యప్డిఓ కిషోర్ రెడ్డి సెలవు పై వెళ్లిపోయారు. ఆయన వెళుతూ కార్యాలయంలో ఉన్న బీరువాల తాలలును కూడా ఆయన వేంట తీసుకువెళ్లారు. సిబ్బంది కార్యాలయంలో హాజరైయ్యే రిజిస్టర్ ను కూడా కిషోర్ రెడ్డి బీరువాలో పెట్టి తాలలు వేసుకువెళ్లడంతో సిబ్బంది గత కొంతకాలంగా రిజిస్టర్ లో సంతకాలు పెట్టడం లేదని తెలిసింది. సిబ్బంది మాత్రం తాము విధులు నిర్వహిస్తున్న రికార్డులో సంతకాలు లేకపోవడంతో తాము విధులలో ఉన్నామో లేదో అని ఆత్మ పరిశీలన చేసుకుంటున్నట్లు సమాచారం. ఇక పోతే రైతుల వివరాలను ఏప్పటి కప్పుడు కంప్యూటర్ లో పొందుపరుస్తారు. తాను లేని సమయంలో కంప్యూటర్ ను ఎవరు ఓపెన్ చేయకూడదు అనే ధోరణిలో కంప్యూటర్ కి ప్రత్యేకంగా పిన్ కోడ్ పెట్టినట్లు విశ్వసీయ సమచారం. ఈ ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అటు రైతులకు,ఇటు సిబ్బందికి న్యాయం చేయాలని ఆక్వా రైతులు కోరుతున్నారు. విషయం పై జెడి సామ్రాజ్యం ను వివరణ కోరగా కార్యాలయంలో ఎటువంటి ఇబ్బంది లేదని అనారోగ్య కారణంగా యప్డిఓ సెలవు పై వెళ్లారని తెలిపారు. రైతులకు సబ్సిడి పథకాలు అందిస్తామని చెప్పారు.

# గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం



కొల్లిపర, సెప్టెంబర్ 28, ప్రజాపాలన : గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని అధికారులు ముందుకు వెళుతున్నారని తహశీల్దార్ సిహెచ్ వెంకటరమణమూర్తి అన్నారు. మండల పరిధిలోని దావులూరు గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. క్రిందిస్థాయి అధికారులు, సిబ్బంది గ్రామంలో కలియ తిరిగిప్రజా సమస్యలు తెలుసుకున్నారు... వృద్ధులను ఫింఛన్లు వస్తుందా... అంటూ పలకరించారు. రైతులను భూసమస్యలు ఏమూనా ఉంటే తెలపాలన్నారు. ప్రతి ఒక్కరిని రేషన్ సక్రమంగా అందుతుందా, సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయండని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరు, మధ్యాహ్న భోజనం అమలుపై ఆరాతీశారు. ఈసందర్భంగా కొందరు గ్రామస్తులు కొన్ని సమస్యలు చెప్పటంతో వాటిని నమోదుచేసుకున్నారు. ఈ సందర్భంలో వెంకటరమణమూర్తి మాట్లాడుతూ గ్రామస్తుల సమస్యలను అన్ని తెలుసుకున్నాని త్వరలో పరిష్కరిస్తానికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ అర్హులకు ఫించన్లు మంజూరు చేస్తుందని, ఏవైరనా అర్హులకు పెన్షన్ రాకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారిణి అన్నపూర్ణమ్మ, విద్యుత్ ఏఇ శివన్నారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఏఇ ఎస్. సాంబశివరావు, ఇఓపిఆర్డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన బహుజనులు

క ృష్ణ జిల్లా కేంద్రం మచిలీపట్టణం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యం లో క్రైస్తవ, ముస్లిం మైనారిటీ మరియు బి సి ల ఐక్య సదస్సు కు హాజరైన అతిరద మహారధులు. సభ విజయవంతం. వక్తలు మాట్లాడుతూ యస్సీ బిసి మైనారిటీ మొత్తం యనబై శాతం గ ఉన్న మనం ఒక్కటైతే అంబేత్కర్ గారు కలలు కన్న రాజ్యాధికారం మనం సాధించవచని ఓటును అమ్ముకోకుండా మనమందరం సంఘటితమై ఈసారి ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ జిల్లాకు రెండు సీట్లు ఐన మనం కైవసం చేసుకోవచాన్నారు. బర్రె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎస్సి ఎస్టీ బి.సి. ల ఆలోచన విధానాన్ని ఒక పిట్ట కథ రూపం లో సమాజనికి అర్ధమయ్యేలా వివరించారు ... మనం ఒక కర్రను తీసుకుని ఒక ఐదు సంవత్సరాలు రెడ్లు చేతికి ఇస్తాము అప్పుడు మనకు తెలిసి వచ్చి అమ్మో ఈడు బాగా కొడుతున్నాడు అని తెలుసుకుని తదుపరి ఎలక్షన్ లలో ఇదే కర్రను తీసుకుని కమ్మ చేతిలో పెడతాము, అప్పుడు తెలిసి వస్తుంది అమ్మో వీడు వాడికన్నా బాగా కొడుతున్నాడు అనిపించి మళ్ళీ ఇదే కర్రను రెడ్ల చేతికి ఇచ్చి మళ్ళీ మళ్ళీ తన్నులు తింటూనే ఉంటాము కాని మనము తీసుకుని వాళ్ళను కొడదాము అని ఎంతమందికి అనిపిస్తుంది అని ప్రశ్నించారు. ఆ చేతికర్ర మన చేతికి వచ్చి మనమీద పెత్తనం చేసిన వారిమీద పగ తీర్చుకునేలగా ఉండాలి అంటే బహుజనులకు ఓటు వేసి మాయావతి నాయకత్వాన్ని బలపరచి మన ఓటు తో బహుజన సమాజ్ పార్టీ కి రాజ్యాధికారం ఇవ్వాల్సిన అవసరం ఉంది అన్నారు. అధిక సంక్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచేసిన పట్టపు రవి రాష్ట్ర ప్రెసిడెంట్, బచ్చుల కుర పుష్ప రాజ్ ఉపాధ్యక్షుడు, లంకా కరుణాకర దాస్ రాష్ట్ర కార్యదర్శి, బర్రె ఆనంద్ కుమార్, ఆర్. జే. మల్లికల్, కోధమల ప్రభుదాస్, కాటూరి చిట్టిబాబు, కుంపటి జయకర్ బాబు, గద్దం రాజు, మరియు బహుజన కార్యకర్తలు పాల్గొన్నారు.అర్జీ తీసుకోవడానికి కలెక్టర్ ఆఫీస్ లో ఎవ్వరు లేకపోవడం తో కొంత ఉద్రిక్తత కలెక్టర్ ఆఫీస్ లో అర్జీ తీసుకోవడానికి అధికారులు ఎవ్వరు లేకపోవడం తో బహుజనులు అసహనానికి గురయ్యారు దీంతో అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమ అని జాతీయ పార్టీ ని విచిన్నం చెయ్యాలి అని కొంతమంది కుట్రలో భాగమని భావించిన బహుజనులు కలెక్టర్ ఆఫీస్ లో నినాదాలతో హోరెత్తించారు, దీంతో వీరిని పోలీసులు నిలువరించే ప్రయత్నం చేయగా జాయింట్ కలెక్టర్ అందుబాటులోకి వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించారు

# బీసీలు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోగలం



బాపట్ల (ప్రజాపాలన): బీసీలు ఐక్యంగా ఉంటేనే చట్టసభల్లో మన హక్కులు సాదించుకోగలమని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్లలో జరిగే అన్యాయాన్ని అరికట్టేందుకు బీసీలు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ నెల 30 న గుంటూరులో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బీసీ గుండెచప్పుడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నక్కల వీరంజనేయులు, ఆవుల రమేష్, చాప రాంబాబు, పరిశా వెంకట్, బావన్నారాయణ, సోని, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీలో అక్షరాభ్యాసం



జగ్గయ్యపేట-28సెప్టెంబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట పట్టణం 18 వ వార్డు లో నగర దర్శిని కార్యక్రమంలో భాగంగా అంగన్ వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకి అక్షరాభ్యాసం చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్ సూపర్ వేజర్ వెంకట్రామ్మ,అంగన్ వాడీ వర్కర్ రాంబాయి,స్కూల్ టీచర్లు సారది,నర్సింహారావులు పాల్గోన్నారు.

# రాజుపాలెం ఎస్సీ పాఠశాల ఆకస్మిక తనిఖీ



త్రిపురాంతకం:సెప్టెంబరు28(ప్రజాపాలన)త్రిపురాంతకం మండల పరిదిలోని రాజుపాలెం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి తులసి మల్లికార్జున నాయక్ మరియు పాఠశాల సముదాయ చైర్మన్ త్రిపురాంతకం మండల హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు టి.రాజశేఖరరెడ్డి కలసి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క సామర్థ్యాలను, తరగతి గదులను, పరిసరాలను ,బాత్రూం లను ,పరిశీలించామని ఆయన అన్నారు. మద్యాన బోజనం వంటను వండే బోజనం లో నాణ్యతను, అలాగే తరగతుల వారిగా సిలబస్ సక్రమంగా జరుగుతున్నాయ అని పరిశీలించాలమని ఆయన అన్నారు. అదేవిధంగా వచ్చే యఫ్2 పరిక్షలను పకడ్బందీగా నిర్వహించి పేపర్లు వెంటనే రుద్ది మార్కుల ను తల్లిదండ్రులకు చెప్పలని ప్రధానోపాధ్యాయుడు సురేష్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసాం



వీరులపాడు28సెప్టెంబర్.ప్రజాపాలన:పట్టాదారుపాసు పుస్తకాలలో ఏదైనా సమస్యలుఉన్నట్లయితే పరిష్కరిస్తామని డిప్యూటీ త హసీల్దార్ పేర్కొన్నారు.తిరస్కరించిన ప ట్టాదారు పాసుపుస్తకాలు అర్జీలను విచార ణను జుజ్జురు గ్రామంలోవిచారణచేసినారు అర్హతను బట్టి కొత్త పట్టా దారు పాస్ పుస్త కాలు ఇస్తామని తెలిపారు.

# "జగన్"కు మద్దతుగా దిగ్విజయంగా పాదయాత్ర పూర్తి

- అధికారంతో అడ్డుకుంటున్నారు
  వైసీపీ శ్రేణులు అండగా నిలవాలి
- గెలిచిన, ఓడిన "పేట" ప్రజలకు సేవ చేస్తాను
  ప్రజలు అపోహలను నమ్మొద్దు
- వైసీపీ సమన్వయకర్త విడుదల రజని

చిలకలూరిపేట: (ప్రజా పాలన) సెప్టెంబర్ 28. వైసిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర మూడు వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆయనకు మద్దతుగా చిలకలూరిపేట పట్టణంలో వైసిపి విడుదల రజిని నాయకత్వంలో రెండు రోజులపాటు వార్డు పర్యటన నిర్వహించి మూడవరోజు స్థానిక కళామందిర్ సెంటర్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. రజని మాట్లాడుతూ అధికార పార్టీ అడుగడుగునా నేను చేస్తున్న కార్యక్రమాలను చూసి ఓర్వలేక నా పైన కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వినాయక చవితి పండుగ చేసుకునేయందుకు వీరి అధికారాలు కావాలా అని పలు ప్రశ్నలు సంధించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో దళితుల భూములు కబ్జా చేయడమే కాకుండా నీరు చెట్టు పేరుతో మట్టిని తవ్వి అమ్ముకున్నారని అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. అభివ ృద్ధి పేరుతో దోపిడి చేస్తున్నారే తప్ప ఎక్కడ అభివ ృద్ధి కనిపించడం లేదని టిడిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పత్తిపాటి గంటసేపు రాజకీయం చేస్తే పేట శాఖలో ఉన్న మరో మంత్రి దోచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని రజని మండిపడ్డారు. మన రాజ్యం వస్తుంది మనమందరం ఆరోజు ఘనంగా పండుగలు చూసుకుందామని చెప్పారు. దీంతో ప్రజల నుంచి హర్షద్వానాలు పెద్ద ఎత్తున మారుమోగాయి. వి.ఆర్ ఫౌండేషన్ పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ప్రజలకు మరింత సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాను. గెలిచినా ఓడినా పేట ప్రజలకు సేవ చేస్తానే తప్ప విదేశాలకు వెళ్ళను అని రజని స్పష్టం చేశారు. కొంతమంది కావాలని నా పైన ఆరోపణలు చేయడమే కాకుండా దుష్ప్రచారం చేస్తున్నారు. వారి అపోహలను నమ్మొద్దని తేల్చి చెప్పారు. అధికారం అండతో అడుగడుగునా అడ్డుకున్నారు వైసీపీ శ్రేణులు అండగా నిలవాలని తెలిపారు. నియోజవర్గం లోనే శాశ్వత రాజకీయాలను సాగిస్తాననీ తెలిపారు. మాఫియా కేంద్రంగా మార్చిన చిలకలూరిపేట ను అభివ ృద్ధి చేసి చూపుతానని తెలిపారు.

జగన్ ముఖ్యమంత్రి అయితే డ్వాక్రా రుణాలు, రైతు రుణాలు మాఫీ చేస్తారని, అదేవిధంగా ప్రతి ఒక్కరు చదువుకునేందుకు అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెడుతున్నారని తెలిపారు. జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రతి కుటుంబానికి ఏడాదికి 5 లక్షల రూపాయలు లబ్ధి చేకూరుతుందని రజని తెలిపారు. రాజన్న రాజ్యం తీసుకొచ్చేందుకు జగన్ అహర్నిశలు క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాదయాత్ర స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎన్ ఆర్ టి సెంటర్ మీదగా చౌత్రాసెంటర్, పోలీస్ స్టేషన్ మీదగా పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగి కళామందిర్ సెంటర్ చేరుకుంది. పోలీస్ అధికారులు సభకు అనుమతులు ఇవ్వకపోవడంతో ఓపెన్ టాప్ జీబు పైనే ప్రజలకు అభివాదం చేసుకుంటూ దాని పైనే రజిని బహిరంగ సభలో మాట్లాడారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భాస్కర్ సెంటర్లో

# భగత్ సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## డివైఎఫ్ఐ పశ్చిమ ప్రకాశం కార్యదర్శి కె.వి పిచ్చయ్య



దర్శి న్యూస్: భగత్సింగ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డివైఎఫ్ఐ పచ్చిమ ప్రకాశం కార్యదర్శి కె.వి పిచ్చయ్య కోరారు

భగత్సింగ్ 111వ జయంతి సందర్భంగా దర్శి లోని ఎస్ వి ఆర్ హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ముందుగా భగత్సింగ్ చిత్రపటానికి ఎస్ వి ఆర్ స్కూల్ డైరెక్టర్ చింత తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పచ్చిమ ప్రకాశం కార్యదర్శి కె.వి వెంకట పిచ్చయ్య మాట్లాడుతూ 1907 సెప్టెంబర్ 28న పంజాబ్ లోని బంగి గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై వ్యతిరేకంగా పోరాడి చిన్న వయసులోనే. విప్లవ వీరుడు గా పేరు తెచ్చుకున్న వ్యక్తి భగత్సింగ్ అని కొనియాడారు స్వాతంత్ర పోరాట కాలంలో విద్యార్థులను యువతను ప్రేరేపించడానికి దానికి ఎంతో క ృషి చేశారు భగత్సింగ్ అనేది ఒక పేరు మాత్రమే కాదు ఆయన ఒక విప్లవ చిహ్నం అని అన్నారు ఆయన బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడి పాలనకు వ్యతిరేకంగా మాత్రమే కాక రాజ్య మార్గాన్ని అనుసరించిన భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు తిరుగుబాటు జెండా విప్లవం చేసిందని అన్నారు దేశం కోసం పోరాడి ఉరికంభమెక్కిన వీరుడు భగత్ సింగ్ అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామదర్శినితో గ్రామాల సంపూర్ణ అభివృద్ధి



పిట్టలవానిపాలె (ప్రజా పాలన) పుట్టు వారి పాలెం గ్రామంలో గ్రామాల సంపూర్ణ అభివ ృద్ధి గ్రామదర్శిని లక్ష్యమని ఎం డి ఓ మేరి కమలమ్మ తెలిపారు. మండల పరిధిలో నీ వారి పాలెం గ్రామంలో గ్రామదర్శిని నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తుందన్నారు. అందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు .త్రాగునీరు పారిశు ధ్యం ఇంటింటా మరుగు దొడ్డి,డ్వాక్రా గ్రూపులు పొదుపు సంఘాలు అభివ ృద్ధి తదితర అంశాలపై గ్రామస్థులతో మాట్లాడారు .అన్ని శాఖల వారీగా అధికారులు సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఎంతో క ృషి చేస్తున్నారని గ్రామ అభివ ృద్ధికి నిధులు మంజూరు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎమ్ పి ఆర్ డి సుజాత, ఎమ్మార్వో సుధారాణి ఆర్ ఐ స్వప్న పలువురు మండల అధికారులు పాల్గొన్నారు